
# సత్యవాక్యం

# THE WORD OF TRUTH



## క్రైస్తవ మాసపత్రిక

SEPTEMBER - 2004

# సత్యవాణి - క్రీస్తు సంఘము

## నిర్వహించు గొప్ప బైబిలు లెక్చర్‌షిప్

2004 సెప్టెంబరు 21, 22, 23 తేదీలలో

ప్రతిరోజు 10:00 a.m., 2:00 p.m. & 6:00 p.m.

ముఖ్య అతిథి : గౌ॥ శ్రీ గొల్లపల్లి సూర్యారావ్ గారు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సభ్యులు (పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖామాత్యులు)

ప్రసంగీకులు : Dr. Ken Yearwood, Jack Thibodaux, Paul Jones, Joshua Gootam, Ricky Gootam.

స్థలం : అంబేద్కర్ భవన్, పాతబస్టాండ్, కాకినాడ - 1

అందరికీ స్వాగతం

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

P.O. Box-80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722
Editor :
Joshua Gootam

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటిక 25 సెప్టెంబర్ 2004 సంచిక 2


## యేసుక్రీస్తు ఇచ్చిన గొప్ప ఆజ్ఞ

*(The Great Commission)*

యేసుక్రీస్తు చనిపోయి, సమాధి చేయబడి మూడవ దినమున తిరిగి లేచిన తరువాత ఒక గొప్ప ఆజ్ఞను తన శిష్యుల కిచ్చెను. అది యీ యుగాంతము వరకు నుండు సర్వలోకమందున్న సర్వమానవు లకు వర్తించును. యేసు యిచ్చిన ఈ గొప్ప ఆజ్ఞను మత్తయి, మార్కు, లూకా అను గ్రంధకర్తలు వారువ్రాసిన సువార్తలలో రికార్డు చేసిరి.

మత్తయి దానిని గూర్చి ఇట్లు వ్రాసెను : "అయితే యేసు వారి యొద్దకు (అనగా అపొస్తలుల యొద్దకు) వచ్చి - పరలోకమందును, భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది. కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి

బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటి నన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను" (మత్తయి 28:18-20).

ఆయన మరణ పునరుత్థానముల తరువాత నాకు ఇహమందును పరమందును సర్వాధికార మీయబడి యున్నదని యేసు చెప్పెను. అందువలన తన అపొస్తలులు సమస్తజనులకు సువార్తను బోధించి, వారికి తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములోనికి బాప్తిస్మ మిచ్చి, ఆయన వారికి బోధించిన సంగతులన్నియు వారికిని బోధించవలెనని ఆయన ఆజ్ఞాపించెను. అట్టి పరిస్థితులలో నేను మీతో కూడ సదాకాలము ఉందునని ఆయన వాగ్దానము చేసెను.

యేసు చనిపోవకముందు ఇంచుమించు 3 1/2 సంవత్సరములు ఆయన బహిరంగ సువార్త సేవచేస్తూ, పాత నిబంధన నుండి వేరైన అనేక నూతన విధులను, సూత్రములను ఆయన బోధించెను. అవన్నియును నూతన నిబంధన రూపమున ఆయన మరణించిన తరువాతనే అమలులోనికి వచ్చెను. అందువలన ఆయన మరణించి తిరిగి లేచిన తరువాతనే సర్వజనాంగములలోను ఆయనకు శిష్యులనుగా చేయుమనియు, ఆయన ఆజ్ఞలను వారుకూడ పాటించవలెననియు బోధించుడి యని తన అపొస్తలుల కాజ్ఞాపించెను.

యేసు ఇచ్చిన గొప్ప ఆజ్ఞను లేఖకుడైన మార్కు ఇట్లు వ్రాసెను: యేసు తన శిష్యులకు ప్రత్యక్షమై "మీరు సర్వలోకము నకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందువాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధించబడును" అని ఆజ్ఞాపించెను (మార్కు 16:15-16).

క్రీస్తు సువార్తను నమ్మి బాప్తిస్మము పొందినవానికి రక్షణ అనుగ్రహిస్తూ, నమ్మని వానికి శిక్ష తప్పదు అని ఆయన హెచ్చరించెను.

లూకా 24:45-49లో లూకా ఇట్లు వ్రాసెను : "అప్పుడువారు (అనగా అపొస్తలులు) లేఖనములు గ్రహించు నట్లుగా ఆయన వారి మనస్సు తెరచి - క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు, యెరూషలేము మొదలు కొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడి యున్నది........ మీరు పై నుండి శక్తి

పొందువరకు (యెరూషలేము) పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను.

క్రీస్తు చనిపోయిన మూడవ దినమున లేచుననియు, యెరూషలేములో ఆయన పేరట మొట్టమొదటిగా మారుమనస్సు, పాపక్షమాపణ ప్రకటింపబడుననియు లేఖనములలో వ్రాయబడిన సంగతిని యేసు వారికి చూపించెను. ఆయన ఇచ్చిన ఆజ్ఞను వెంటనే అమలులోనికి తేక పై నుండి శక్తి పొందువరకు వారు కనిపెట్టవలెను.

సమస్త దేశములకు సర్వజనాంగములకు ఈ యుగాంతము వరకు వర్తించు ఈ గొప్ప ఆజ్ఞను గూర్చి మత్తయి, మార్కు, లూకా అనువారు కొంత కొంత వ్రాసిరి. వారిలో ఏ ఒక్కడు యేసుక్రీస్తు ఇచ్చిన ఆజ్ఞ నంతటిని వ్రాసి యుండలేదు. గనుక ఆ గొప్ప ఆజ్ఞను మనము సంపూర్తిగ సంగ్రహించు నిమిత్తము ఆ ముగ్గురు వ్రాసిన దానిని మనము సమకూర్చి చూచితిమి. దానిని బట్టి వారు సర్వసృష్టికి సమస్త జనములలోను సువార్తను బోధింపవలెను అని యేసు వారిని ఆజ్ఞాపించెను (మత్తయి 28:19; మార్కు 16:15; లూకా 24:47). ఆ సు వార్తను నమ్మి (మార్కు 16:16) మారుమనస్సు పొంది (లూకా 24:47), బాప్తిస్మము పొందినవాడు (మత్తయి 29:19; మార్కు 16:16) రక్షించబడును లేక పాపక్షమాపణ పొందును (మార్కు 16:16; లూకా 24:47) అని తేటబడు చున్నది.

గనుక మనలో ఎవరయినను రక్షింపబడవలెనంటే అతడు యేసుక్రీస్తును నమ్మి, మారుమనస్సు పొంది, బాప్తిస్మము పొందవలెనని క్రీస్తు ఆజ్ఞాపించుచున్నారు. అట్లు బాప్తిస్మము పొందిన విశ్వాసులకు యేసుక్రీస్తు చేసిన బోధలను బోధించవలెను అని ఆయన ఆజ్ఞాపించెను.

యేసుక్రీస్తు ఇచ్చిన ఈ గొప్ప ఆజ్ఞను అమలు జరుపుటకు అపొస్తలులు పై నుండి శక్తి పొందేవరకు కనిపెట్టవలయును. దాని కొరకై వారు యెరూషలేమునందు వేచి యుండవలెనని యేసు వారి నాజ్ఞాపించెను (లూకా 24:49). లూకా సువార్తను వ్రాసిన యతడే అపొస్తలుల కార్యములు అను పుస్తకమును కూడ వ్రాసెను. దానిలో మొదటి అధ్యాయము 4వ వచనము నుండి చూచిన యెడల, "యేసు వారిని (అపొస్తలులను) కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను - మీరు యెరూషలేము నుండి వెళ్ళక నావల వినిన తండ్రి యొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి. యోహాను నీళ్ళతో బాప్తిస్మమిచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందు

దురు". "అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చినప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ, సమరయ దేశముల యందంతటను, భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని ఆయన వారితో చెప్పెను" (1:8).

అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములో చూచిన యెడల పెంతెకొస్తు దినమున వారి కాజ్ఞాపించిన రీతిగనే అపొస్తలు లందరు యెరూషలేములో ఒకచోట కూడియుండి నట్లు గమనించగలము. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగా వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. అపొస్తలు లందరు పరిశుద్ధాత్మతో నిండినవారై వాక్శక్తిని పొందిరి. ఆ కాలమున ఆకాశము క్రింద నుండు ప్రతి జనములలో నుండి వచ్చిన భక్తిగల యూదులు యెరూషలేములో కాపురముండిరి. ఈ శబ్దము కలిగినప్పుడు జనులు గుంపులుగా కూడి రాగా పేతురు లేచి యేసుక్రీస్తు గూర్చిన సువార్తను మొట్ట మొదటిగా బోధించెను. మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని అతడు బోధించెను. వారు హృదయములో నొచ్చుకొని మేమేమి చేయవలెనని అడుగగా పేతురు......మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి అని చెప్పెను. అతని వాక్యము అంగీకరించిన వారు సంతోషముతో బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో, అనగా సంఘముతో చేర్చుచుండెను (అపొ.కా. 2:1-47).

యేసుక్రీస్తు తన అపొస్తలులు కిచ్చిన గొప్ప ఆజ్ఞను, పెంతెకొస్తు దినమున యెరూషలేములో జరిగిన ఈ సంఘటనతో మనము సరిపోల్చి చూచిన యెడల, యేసు యొక్క ఆజ్ఞను అపొస్తలులు అక్షరాల నెరవేర్చుట చూడగలము; యెరూషలేము మొదలుకొని సర్వలోకమునకు సర్వజనములకు సువార్త ప్రకటింపబడవలెను. విన్నవారు నమ్మి, మారుమనస్సు పొంది, బాప్తిస్మము నొందిన యెడల రక్షింపబడుదురు అని యేసు ఆజ్ఞాపించెను. అపొ.కా. 2వ అధ్యాయములో పెంతెకొస్తునాడు ఆకాశము క్రింద నుండు ప్రతిజనములో నుండి వచ్చిన మనుష్యులు పేతురు చేసిన మొట్ట మొదటి

సువార్త ప్రసంగమును వినిరి. దానిని విని వారు హృదయములో నొచ్చు కొనిరి అనగా విశ్వసించిరి. విశ్వసించినవారు పాపక్షమాపణ కొరకు అనగా రక్షణ పొందుట కొరకు బాప్తిస్మము పొందవలెనని పేతురు చెప్పగా ఆ దినమందు మూడువేల మంది బాప్తిస్మము పొందిరి.

చరిత్రలో ఈ ఘడియ నుండి క్రీస్తు సంఘము స్థాపించబడినట్లును, క్రొత్త నిబంధన అమలులోనికి వచ్చినట్లును మనము గ్రహించుకొనగలము. అపొ.కా. 2వ అధ్యాయము తరువాత బైబిలు లేఖకులు, సంఘముస్థాపించబడియున్నట్లు వ్రాయుట, అట్లు బోధించుట మనము చూడగలము. గనుక క్రీస్తు సంఘము క్రీ॥శ॥ 33వ సంవత్సరములో స్థాపించబడెను. అది యెరూషలేములో పెంతెకోస్తు పండుగ దినమున ఆరంభమాయెను. సువార్తను నమ్మి, బాప్తిస్మము పొంది రక్షింపబడిన ప్రతివానిని ప్రభువు తన సంఘముతో అనుదినము చేర్చుచుండెను. ఏ మానవుడు తనకుగా తాను అందులో చేరలేడు గాని ప్రభువే అతని చేర్చును.

ఈనాడు మానవ నియమములను బట్టి ఒకడు తనకుగా తాను చేరగల సంఘము లనేకములున్నవి. అవి యేసు క్రీస్తు స్థాపించిన సంఘము కానేరవు. క్రీస్తు స్థాపించిన సంఘము తప్ప మరియే సంఘము దైవానుమతిని బడసినది కాదు. వాటిని గూర్చి బైబిలు ఎక్కడను చెప్పుటలేదు సరిగదా "పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతిమొక్కయు పెల్లగింపబడును" అని మత్తయి 15:13లో యేసు ముందుగనే మనలను హెచ్చరించెను.

దేవుని చిత్తానుసారముగ స్థాపించబడిన సంఘము ఒకే ఒక్కటి యున్నది (ఎఫెసీ 4:4). అది క్రీస్తు సంఘము. రక్షింపబడిన ప్రతివారిని ప్రభువు తన సంఘముతో చేర్చును అని వాక్యము చెప్పుచున్నది (అపొ.కా. 2:47). అందువలన నిజముగా రక్షణ పొందినవారి నెవరినీ ఆయన వేరొక సంఘముతో చేర్చడు గదా! ఆయనకు విధేయులైన వారందరు ఆయనచే రక్షింపబడుటయే గాక ఆయన సంఘముతో ఆయనచే చేర్చబడుదురు. అందువలన అపొ.కా. 2వ అధ్యాయములో స్థాపించబడిన సంఘమే క్రీస్తు సంఘము. క్రొత్త నిబంధన ఆజ్ఞలను బట్టి విధేయులైన వారందరు దాని సభ్యులై యున్నారు. వారు రక్షించబడినవారు. గనుక మిత్రుడా, నీవు ఎక్కడ ఉన్నావు? క్రీస్తు సంఘములో లేని యెడల, నీ ఆత్మీయ క్షేమమును గూర్చి దీర్ఘముగా ఆలోచించుకొనుట నీకు మంచిది !!

- జాషువా గూటం

# ఇద్దరు ఋణస్థులు

*(Two Debtors)*

*లూకా 7:36-50*

"పరిసయ్యులలో ఒకడు తనతో కూడ భోజనము చేయవలెనని యేసు నడిగాడు. ఆయన ఆ పరిసయ్యుని యింటికి వెళ్లి భోజన పంక్తిని కూర్చుండగా, ఆ ఊరిలో యున్న పాపాత్మురాలైన యొక స్త్రీ, యేసు పరిసయ్యుని యింట భోజనమునకు కూర్చున్నాడని తెలిసికొని, యొక బుడ్డిలో అత్తరు తీసికొని వచ్చి వెనుక తట్టు ఆయన పాదముల యొద్ద నిలువబడి, యేడ్చుచు కన్నీళ్లతో ఆయన పాదముల తడిపి, తన తలవెంట్రుకలతో తుడిచి, ఆయన పాదములను ముద్దు పెట్టుకొని, ఆ అత్తరు వాటికి పూసెను. ఆయనను పిలిచిన పరిసయ్యుడు అది చూచి, ఈయన ప్రవక్తయైన యెడల తన్ను ముట్టుకొనిన యీ స్త్రీ ఎవతెయో ఎటువంటిదో యెరిగి యుండును; ఇది పాపాత్మురాలు అని తనలో తాననుకొనెను" (లూకా 7:36-39).

అందుకు యేసు తనను పిలిచిన పరిసయ్యుడగు సీమోనుతో ఈ ఉపమానమును చెప్పారు . "అప్పు ఇచ్చు ఒకనికి ఇద్దరు ఋణస్థులుండిరి. వారిలో ఒకడు ఐదు వందల దేనారములను మరి యొకడు ఏబది దేనారములను అచ్చి యుండిరి. ఆ అప్పు తీర్చుటకు వారి యొద్ద ఏమియు లేక పోయెను. గనుక వారిద్దరిని క్షమించెను. కాబట్టి వీరిలో ఎవడు అతని ఎక్కువగా ప్రేమించునో చెప్పుమని అడిగెను. అందుకు సీమోను అతడెవనికి ఎక్కువ క్షమించెనో వాడే అని నాకు తోచుచున్నదని చెప్పగా ఆయన నీవు సరిగా యోచించితివని అతనితో చెప్పెను" (లూకా 7:41-43).

యేసు ప్రభువును భోజనమునకు పిలిచిన సీమోనను పరిసయ్యుడు స్వనీతి పరుడు. యేసు ప్రభువును ప్రేమించి నందువలనగాక, ఆయనను పరిశోధింపనవకాశము కొరకు అతడాయనను భోజనమునకు పిలిచాడు. యేసు అతని ఆహ్వానాన్ని అంగీకరించారు. ఆయన ఎవరి నుండి తన్నుతాను దూరము చేసికోలేదు (లూకా 15:1, 2). ఆయన ఆ పరిసయ్యుని యింట భోజనమునకు కూర్చుండగా పాపాత్మురాలైన ఒక స్త్రీ యేడ్చుచు కన్నీళ్లతో ఆయన పాదములను తడిపి, తన తల వెంట్రుకలతో తుడిచి,

వాటిని ముద్దు పెట్టుకొని అత్తరు పూసింది.

యిది చూచి సీమోను, ఈయన ప్రవక్తయని అందరు చెప్పుకొనుచున్నారు (లూకా 7:17), గాని ఈయన ప్రవక్తయైతే ఈమె పాపాత్మురాలని ఎరుగడా? యని తనలో తాను ప్రభువును విమర్శించడం మొదలు పెట్టాడు. తాను చాల నీతి పరుడని, స్త్రీయైతే పాపాత్మురాలని తన్ను తాను పోల్చుకోవడం మొదలు పెట్టాడు.

యేసు ప్రభువు సీమోను తలంపుల నెరిగి యున్నారు. ఆయన అందరి సంగతి ఎరిగినవారు. ఆయన మనుష్యుని అంతర్యము నెరిగినవాడు (యోహాను 2:24). గనుక సీమోనుకు ఈ ఇద్దరు ఋణస్థులను గూర్చిన ఉపమానమును చెప్పారు.

అప్పు ఇచ్చు ఒకనికి ఇద్దరు ఋణస్థులుండిరని ఆయన చెప్పాడు. ఈ ఉపమానములో అప్పు యిచ్చువాడు దేవుడు; పాపాత్మురాలైన స్త్రీ, యేసుకు భోజనమునకు పిలిచిన సీమోనను పరిసయ్యుడు ఋణస్థులు. స్త్రీ ఎక్కువ మొత్తమును, సీమోను తక్కువ మొత్తమును అచ్చి యున్నవారు. ఆ అప్పు తీర్చుటకు వారి యొద్ద ఏమియు లేక పోయెను. మన పాపముల అప్పు తీర్చుడానికి మన యొద్ద కూడ ఏమియు లేదు. అయినను ప్రభువు వారిద్దరిని క్షమించారు. ఆ స్త్రీ వెంటనే ఆ క్షమాపణ నంగీకరించింది. విస్తారముగా క్షమించబడింది. ఘోర పాపినని తన్ను తాను తగ్గించుకొన్నది. "ఆమె విస్తారముగా ప్రేమించెను గనుక ఆమె యొక్క విస్తార పాపములు క్షమించబడెనని" యేసు ప్రభువు చెప్పారు (లూకా 7:41-7).

సీమోనైతే బహుస్వనీతి పరుడు. ప్రభువుకు తనయింట భోజనమునకు పిలిచాడే గాని ప్రభువు చెంత చేరలేక పోయాడు, సరిగదా ఆయనకు కనీస మాత్రము అతిధి సత్కారమైనా చేయ లేదు. యేసు "ఆ స్త్రీ వైపు తిరిగి సీమోనుతో ఇట్లనెను - ఈ స్త్రీని చూచుచున్నావే, నేను నీ యింటిలోనికి రాగా నీవు నా పాదములకు నీళ్లియ్యలేదు గాని యీమె తన కన్నీళ్లతో నా పాదములను తడిపి తన తలవెంట్రుకలతో తుడిచెను. నీవు నన్ను ముద్దు పెట్టుకొనలేదుగాని, నేను లోపలికి వచ్చినప్పటి నుండి యీమె నాపాదములు ముద్దు పెట్టుకొనుట మానలేదు. నీవు నూనెతో నా తల అంటలేదు గాని ఈమె నా పాదములకు అత్తరు పూసెను. ఆమె విస్తారముగా ప్రేమించెను గనుక ఆమె యొక్క విస్తార పాపములు క్షమించబడెనని నీతో చెప్పుచున్నాను" (లూకా 7:44-47). ఆమె ఆయనను ఎక్కువ ప్రేమించినది.

ఆమె పాపములు క్షమింపబడుటకు కారణం ఆమె ప్రేమయే. సీమోను ఏదైతే ప్రభువుకు చేయకూడదను కొన్నాడో దాని నంతటినీ, అంతకంటె ఎక్కువను ఆమె ప్రభువుకు చేసి ఆయనను ఘనపరచింది.

సీమోనులాంటి మనస్తత్వం కలిగి యుంటే స్వనీతి స్వభావము నుండి మనం దూరమగుట కష్టమగును. స్వనీతి పరుడె వడు దేవుని రాజ్యములో ప్రవేశింపడు. పరిస య్యులు ఎప్పుడు స్వనీతి పరులే. అందుకే యేసు పరిసయ్యులతో "సుంకరులును వేశ్యలును మీకంటె ముందుగా దేవుని రాజ్యములో ప్రవేశించుదురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. యోహాను నీతిమార్గమున మీ యొద్దకు వచ్చెను, మీరతనిని నమ్మలేదు; అయితే సుంకరు లును వేశ్యలు అతని నమ్మిరి; మీరు అది చూచియు అతనిని నమ్మునట్లు పశ్చాత్తా పడ పడక పోతిరి" అని బోధించారు (మత్త 21:31, 32). మన పాప పరిస్థితిని సంపూ ర్తిగా ఎరిగి మనం దేవుని పూర్తిగా ప్రేమిం చాలి. మన పాపపు భారము నుండి మన లను మనమే విడుదల చేసి కోలేము. దేవుడు తన అమితమైన ప్రేమ చొప్పున మనలను క్షమించకపోతే ఆ ఋణాన్ని తీర్చుటకు మనయొద్ద ఏమియు లేదు. ఈ లోకంలో యున్న బంగార మంతయు, ధనమంతయు అర్పించినను మన పాప ములను తీసివేయలేవు. మన దౌర్భాగ్య స్థితిని ఎరిగిన వారమై ఆ స్త్రీవలె యేడ్చుచు ప్రభువు యొద్ద క్షమాపణను వేడుకోవాలి.

ప్రభువు మనలను క్షమించడానికి ఆసక్తి కలిగి యున్నారు. ఆయనే దేవుని కుమారుడని మనం హృదయ పూర్వక ముగా నమ్మి, పాపముల విషయమై మారు మనస్సు పొందాలి. మారుమనస్సు పొందని యెడల మీరందరు ఆలాగే నశింతురని ఆయన చెప్పారు. మారుమనస్సు పొంది ఆయన నామమును ఒప్పుకొనుచు పాప క్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందితే ఆయన ఈ రోజే నిన్ను క్షమిస్తాడు. మన పాపములు ఎంత విస్తారమైనను ఆయన తప్పక క్షమిస్తాడు. ఆయనను విమర్శించక, విరిగి నలిగిన హృదయముతో ఆయన సన్నిధికి రమ్ము !.

✍ - జాషువా గూటం

# కాలేబు

యెపున్నే కుమారుడైన కాలేబును గూర్చి బైబిలో వ్రాయబడినది. సంఖ్యా కాండము 13 మరియు 14, సంఖ్యా 32:10-13, 15:13-14లలో కాలేబు గూర్చి వ్రాయ బడినది. కాలేబు దైవభక్తి కలిగినవాడు. కానాను దేశమును వేగుచూచుటకు వెళ్ళిన 12 మంది వేగుల వారిలో కాలేబు ఒకడు. 40 దినములు ఆదేశములో సంచరించి వేగులవారు తమ నివేదికను సమర్పించారు. పదిమంది వేగుల వారు తమ యొక్క అప జయాలను గూర్చిన నివేదికను ఇచ్చారు. వాటి సారాంశమేమనగా - దేవుని ప్రజలు ఆదేశమును స్వతంత్రించు కొనజాలరు. ఆదేశము తన నివాసులను భక్షించు దేశము - వారు ఉన్నత దేహులు - అనాగరీకులు. మిగిలిన ఇద్దరు వేగులవారు, యెహోషువా, కాలేబు మంచి ధైర్యముతో ఈలాగు చెప్పిరి, యెహోవా మన యందు ఆనందించిన ఎడల ఆదేశములో మనలను చేర్చి దానిని మనకిచ్చును కనుక యెహోవా యందు విశ్వాసముంచుడి. దేవుడు మనకు తోడై యున్నాడు. వారికి భయపడకుడి అని చెప్పెను.

ఆ మంచి నివేదికకు వ్యతిరేకముగా జనులు స్పందించి కాలేబు యెహోషువలను రాళ్ళతో కొట్టి చంపవలెనని చూచిరి (సంఖ్యా 14:10). దేవుడు ఆ ప్రజల వలన విసిగి వారు కనానును చూడరనియు మరియు కాలేబు యెహోషువ మరియు ఇరువది ఏండ్ల వయస్సు నిండని వారు తప్ప మిగిలిన వారందరు అరణ్యములో నలభై సంవత్సరములు తిరుగులాడి ఆయనకు వ్యతిరేకముగా సణగిన వారందరు రాలిపోవుదురని చెప్పెను (సంఖ్యా 14:29-33).

అందుచేత కాలేబు, యెహోషువా మరియు 20 సంత్సరముల ప్రాయము కల్గినవారు మాత్రమే పాలు తేనెలు ప్రవహించు దేశములో ప్రవేశించుటకు అర్హత కలిగి యుండిరి.

కాలేబు జీవితము నుండి మనము నేర్చుకో గల పాఠములు ఏమిటి?

1). He was a man of faith : (అతడు విశ్వాసముగల వాడు. అతడు ఐగుప్తులోను, ఎర్రసముద్రములోను, సీనాయి కొండపైన అనేక అద్భుతములు చూచినవాడు. అతడు దేవుని యొక్క మహాశక్తిని ఎరిగిన వాడు. కనాను దేశమును వాగ్దానము దేశముగా ఇస్తానని దేవుడు చెప్పిన విషయమును ఎరిగిన వాడు. దేవుడు తన వాగ్దానమును నెరవేర్చగలడని నమ్మ

(తరువాయి 12వ పేజిలో) →

# సత్యవాణి - క్రీ

# నిర్వహించు గొప్ప

## AGREAT BIBLE LECTU

తేదీలు : 2004 సెప్టెంబ

ప్రతిరోజు ఉదయ

మధ్యాహ్నం : 2

స్థలం : **అంబేద్కర్ భ**

ప్రసంగీకులు : Bro. Ken Year

Bro. Jack Thib

Bro. Paul Jon

Bro. Joshua G

Bro. Ricky G

దూరప్రాంతముల నుండి వచ్చువారికి ఉచిత భోజనం కలదు. అంబేద్కర్ భ
తెచ్చుకొనవలెను. అంబేద్కర్ భవన్ జిల్లాపరిషత్తు, జిల్లా కోర్టు కాంప్లెక్సు, గ
విజయవంతముగా జరుగునట్లు ప్రార్ధించండి. మీ ర

సత్యవాణి - క్రీస్తు సంఘము
7-9-35, రామారావ్ పేట,
కాకినాడ - 533 004.

# ...స్తు సంఘము

# ...బైబిల్ లెక్చర్‌షిప్

## ...RESHIP at KAKINADA

...21, 22, 23 తేదీలలో

...10 గంటలకు

...కు, సాయంత్రం : 6:30 గంటలకు

**... పాత బస్‌స్టాండు దగ్గర, కాకినాడ - 1.**

..., USA

...x, USA

...SA

...n &

...సత్యవాణి కార్యాలయంలోను వసతి కలదు. వచ్చు వారు తమ బెడ్డింగ్‌ను
...ఆసుపత్రిలకు దగ్గరలో యున్న పాత బస్‌స్టాండులో కలదు. లెక్చర్‌షిప్
...ప్రార్థించు చున్నాము, ఎదురు చూచుచున్నాము.

వందనములతో
బ్రదర్ జాషువా గూటం
ఫోన్ : 0884 - 2363722
- 2363697

కము కల్గినవాడు (2 పేతు 3:9). కాలేబు దేవుని మానవుల యొక్క కారణాలు వెతుకుటకు పరిమితం చేయలేదు గాని అబ్రహాముకు కలిగిన విశ్వాసము కల్గి యున్నాడు.

2) He was a man of foresight : కాలేబు ముందుచూపు కలిగిన వ్యక్తి. ఇతర వేగులవారు చేసిన ప్రయాణమే కాలేబు చేసాడు. వారికియ్యబడిన పనే ఇతనికీ ఈయబడినది. వారు చూచిన గోడలే, వారుచూచిన పట్టణమే మరియు వారు చూచిన ప్రజలనే కాలేబు కూడా చూచాడు. కాని వారికి కాలేబుకి తేడా ఏమిటి? కాలేబు దేవుని చూచాడు. వారు గోడలను, పట్టణాన్ని అందులోని ప్రజలను చూడగా కాలేబు వారికంటే ఉన్నతుడైన దేవుడు తమ పక్షముగా ఉన్నాడని కాలేబు చూచాడు.

3) He was a man of fortitude : అతడు ధైర్యము గల వ్యక్తి :- తాను సరియైనదని నమ్మిన దానిపై నిలిచి యుండగల ధైర్యము గలవాడు. తప్పుడు సమాచారమందించిన వేగులవారికి తిరుగుబాటు చేసిన ప్రజలకు భయపడక వారందరికి వేరుగా కాలేబు నిలిచాడు. ఎత్తైన గోడలు గల పట్టణాన్ని గాని ఉన్నత దేహులైన ప్రజలకు గాని. వారి జనులను వారే భక్షించే జనులకుగాని మరియు తిరుగుబాటు చేసిన ఇశ్రాయేలీయులకు గాని భయపడలేదు (యెహోషువా 14:7).

4) He was a man of forebearance :- అతడు దీర్ఘ శాంతము గల వ్యక్తి :- వారు కనాను దేశమును గూర్చి వేగు చూచి వచ్చిన తరువాత వారు ఆ వాగ్దాన దేశమును గూర్చి తమ నివేదికను సమర్పించారు. నలభై సంవత్సరములు అరణ్యములో తిరుగులాడిన తరువాత యోర్దాను నదిని యెహోషువతో కలిసి దాటిన ఏడు సంవత్సరాల తరువాత గాని ఆ వాగ్దాన దేశమును స్వతంత్రించుకొనలేదు. తన 85వ ఏట అతడు యెహోషువ యొద్దకు వచ్చి ఆ వాగ్దాన భూమియైన కనాను గూర్చి మాట్లాడెను. కాలేబు విశ్వాసులకు తండ్రియైన అబ్రహాము వాగ్దాన పుత్రుడైన ఇస్సాకును పొందేవరకు ఎలాగు కనిపెట్టాడో. ఆలాగున ఆ వాగ్దాన దేశమును పొందే వరకు ఓర్పుతోను సహనముతోను కని పెట్టాడు.

మనమందరము కూడా కాలేబునకు గల విశ్వాసము ముందుచూపు, ధైర్యము మరియు సహనము కలిగి యుందము (2 పేతురు 3:9).

✍ - బి.ఎస్.ఎ. సువార్త

(V O T)

# స్థిరమైన పునాది

*(The Sure Foundation)*

యేసు సంఘమును కట్టుదునని చెప్పినప్పుడు దానినొక బండపై కట్టుదునని వాగ్దానము చేసెను (మత్తయి 16:18). అయితే అసలు ప్రశ్న యేమంటే ఆ బండ యేమిటి? లేక యెవరు? దీనికి జవాబు నిచ్చుటకు మనము దాని సందర్భమును గమనించవలెను. మొదటిగా, నేనెవరినని మనుష్యులు తలంచుచున్నారు? అని ప్రభువు తన శిష్యుల నడిగెను. ప్రజలాయ నను ఒక ప్రవక్తగా భావించు చున్నారని ఆయనకు వివరించిరి. "అందు కాయన మీరైతే నేను ఎవడనని చెప్పుకొను చున్నా రని వారి నడిగెను. అందుకు సీమోను పేతురు, నీవు సజీవుడవగు దేవుని కుమారు డవైన క్రీస్తువని చెప్పెను". ప్రభువు కోరునట్టి జవాబు అదే గనుక "యేసు సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు; పరలోక మందున్న నా తండ్రి ఈసంగతి నీకు బయలు పరచెనే కాని నరులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును; పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నా ననెను". అయితే పేతురు ఏమి ఒప్పు కొనెను? యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనెను. అంతకు తక్కువ ఏమి కాదు. అప్పుడు ప్రభువేమి చెప్పెను? ఆయన, ఈ బండమీద అనగా నేను దేవుని కుమారుడనని నీవు చేసిన ఒప్పుకోలు మీద, నా సంఘమును కట్టుదును అని చెప్పెను. ఇంకొక మాటలో క్రీస్తు ఒక సంఘమును నిర్మించబోవు చున్నారు; దానిని స్థిరముగా యుండు పునాదిపై ఆయన నిర్మించబోవు చున్నారు. అది అట్లయిన దానిని ఆయన ఒకరిద్దరి ప్రవక్తలపై నిర్మించబోవుట లేదు. సరిగదా దానిని పేతురుపై గాని లేదా అపొస్తులులపై గాని నిర్మించబోవుట లేదు. ప్రశ్నేమంటే ఆయన దేవుని కుమారుడా? కాదా? యనునది. ఆయనే దేవుని కుమారుడనే జవాబు కూడ దొరికినది గనుక ఈ గొప్ప సత్యముపై ఆయన తన సంఘమును నిర్మింతునని ప్రకటించెను. ఈ గొప్ప వాస్తవముపై నేటి కింకను సంఘము ఆధారపడి యున్నది. క్రీస్తు దేవుని కుమారుడు కాదని నిరూపింప బడ గలిగిన యెడల సంఘము కూలిపోయి ఛిన్నాభిన్నములగును.

క్రీస్తే ఆబండయని, స్థిరమైన పునాది యని చెప్పబడెను. 1 కొరింథి 10:4లో

మోషేతో కూడ సముద్రముగుండా నడిచిన వారిని గూర్చి పౌలు చెబుతు "వారందరు ఆత్మ సంబంధమైన ఒకే ఆహారమును భుజించిరి; అందరు ఆత్మ సంబంధమైన ఒకే పానీయమును పానము చేసిరి. ఏలయనగా తమ్మును వెంబడించిన ఆత్మ సంబంధమైన బండలోనిది త్రాగిరి; ఆ బండ క్రీస్తే" యని పలికెను. మరల 1 కొరింథి 3:9-11లో అతడిట్లు వ్రాసెను: "మేము దేవుని జతపనివారమై యున్నాము; మీరు దేవుని వ్యవసాయమును దేవుని గృహమునై యున్నారు. దేవుడు నాకను గ్రహించిన కృప చొప్పున నేను నేర్పరియైన శిల్పకారునివలె పునాది వేసితిని. మరి యొకడు దానిమీద కట్టుచున్నాడు; ప్రతి వాడు దానిమీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను. వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయ నేరడు; ఈపునాది యేసుక్రీస్తే". ఇవి గాక వేరే వచనములు లేకపోయినను, వీటిని బట్టి క్రీస్తే ఆ బండయని, పునాది యని గుర్తించ బడుటను మనము గమనించ గలము. కాని ఆయన దేనికి బండ మరియు పునాదియై యున్నాడు? సంఘమున కేగదా.

సంఘము దేవుని గృహమని చెప్పబడినది. తిమోతికి వ్రాయుచు పౌలు ఇట్లు హెచ్చరించెను : "అయినను నేను ఆలస్యము చేసిన యెడల దేవుని మందిరములో, అనగా జీవము గల దేవుని సంఘములో జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను" (1 తిమోతి 3:15). కొరింథులోని సంఘమును గూర్చి చెబుతు దానిని దేవుని గృహముగా అతడు వర్ణించెను (1 కొరింథి 3:9).

భౌతిక భవనపు పునాదిలో అతి ప్రాముఖ్యమైనది మూలరాయి. దేవుని గృహమగు సంఘమునకు కూడ అట్లే. ఈ సందర్భములో క్రీస్తే ఆ మూలరాయి. ఆయనను గూర్చి యెషయా ప్రవక్త ఇట్లనెను: "ప్రభువగు యెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడు - సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే. అది పరిశోధింప బడిన రాయి. అమూల్యమైన తలరాయి. బహు స్థిరమైన పునాదియైన మూలరాయియై యున్నది, విశ్వసించువాడు కలవరపడడు" (యెషయా 28:16). "ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి, మూలకు తల రాయి ఆయెను" అని దావీదు పలికెను (కీర్తన 118:22). ఇదే సంగతి లూకా 20:17, మార్కు 12:10, మత్తయి 21:42లో మరల చెప్పబడెను. పేతురు యూదుల అధికారులకు క్రీస్తునుగూర్చి ప్రకటించుచు అపొ.కా. 4:11లో ఇదే వచనమును ఎత్తి చూపించెను. ఎఫెసులో యున్న సంఘమునకు వ్రాయుచు పౌలు దీనిని ఇట్లు బలపరచెను: "కాబట్టి

మీరిక మీదట పరజనులున్ను, పరదేశు లునై యుండక, పరిశుద్ధులతో ఏక పట్టణ స్తులును, దేవుని యింటివారునై యున్నారు. క్రీస్తు యేసు ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడి యున్నారు. ప్రతికట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి ప్రభువునందు పరిశు ద్ధమైన దేవాలయమగుటకు వృద్ధి పొందు చున్నది. ఆయనలో మీరు కూడ ఆత్మ మూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు" (ఎఫెసీ 2:19-22). చివరిగా పేతురిట్లు వ్రాయు చున్నాడు: "యేసు క్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మసంబంధమైన బలుల నర్పించుటకు పరిశుద్ధయాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్ళవలె నుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు. ఏలయనగా ఇదిగో నేను ముఖ్యమును ఏర్పరచబడినదియు, అమూల్యమునగు మూలరాతిని సీయోనులో స్థాపించుచున్నాను; ఆయన యందు విశ్వాస ముంచువాడు ఏమాత్రమును సిగ్గుపడడు అను మాట లేఖన మందు వ్రాయబడి యున్నది. విశ్వసించుచున్న మీకు, ఆయన అమూల్యమైన వాడు; విశ్వసింపని వారికైతే, ఇల్లు కట్టువారు ఏ రాతిని నిషేధించిరో అదే మూలకు తలరాయి ఆయెను. మరియు అది అడ్డురాయియు అడ్డుబండయు ఆయెను. కట్టువారు వాక్యమున కవి ధేయులై తొట్రిల్లుచున్నారు. దానికే వారు నియమింపబడిరి" (1 పేతురు 2:5-8).

పునాది ఎంత బలముగా యుంటే దానిపై నిర్మించబడిన భవనము కూడ అంతే బలముగా యుండును. ప్రభువు దీని నెరుగును. అందువలననే ఆయన సంఘ మునకు పునాదిగాను, బండగాను, ముఖ్య మూలరాయిగాను చేయబడెను. మత్తయి 7:24-27లో యిండ్లు కట్టుకొనిన ఇద్దరి మనుష్యులను గూర్చి ఆయన ఒక ఉపమా నము చెప్పెను. ఒకడు బుద్ధిమంతుడు, మరొకడు బుద్ధిహీనుడు. వారు వేసిన పునా దులు బట్టి వారి ఒక్కొక్కరి యిల్లు నిలు చుట గాని లేక కూలిపోవుట గాని జరిగెను. ఆత్మీయముగా చెప్పుకొన వలెనంటే ఒకడు ప్రభువు బోధకు చూపించు మనస్తత్వమును బట్టి అతని పునాది ఆధారపడి యుండును. గనుక ఒకడు దేవుని చిత్తమునకు లోబడిన యెడల (మార్కు 16:16; అపొ.కా. 2:37, 38). ప్రభు వతనిని రక్షించి తన సంఘ ముతో చేర్చుకొనును (అపొ.కా. 2:47). దానికి క్రీస్తే పునాదియై యున్నాడు. నీవు యెవరి మీద లేక దేనిమీద నిర్మించు చున్నావు?

- జె.సి. ఛోట

# యేసు క్రీస్తే మీకు నిరీక్షణ

మీకందరికీ ఒక శుభవర్తమానం. అదే సజీవుడైన దేవుని కుమారుడు యేసు క్రీస్తు ఆయన నామంలోనే నిరీక్షణ, మీ యందున్న క్రీస్తు మహిమ నిరీక్ష ణయై యున్నారు (కొలస్స 1:27).

క్రీస్తు పరలోకము నుండి అరుదెంచి మనకొక వాగ్దానం చేశారు. అదేమంటే "జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (యోహాను 10:10). ఆయన తన బోధనల ద్వారా, ఉప మానముల ద్వారా మీరు మేలు పొందాలని ఆనందంగా ఉండాలని కోరు కొంటున్నారు.

క్రీస్తు మీ రక్షకుడుగా ఉండాలను కొంటున్నారు. "ఆమె యొక కుమారుని కనును తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయ నకు యేసు అని పేరు పెట్టుదువనెను" (మత్తయి 1:21). మీ పాపముల నుండి, అతిక్రమ ముల నుండి మీకు విడుదల నిచ్చేది యేసు ఒక్కడే.

మీరు ఆత్మీయ జీవము కలిగి ఉండాలని క్రీస్తు కోరుకొంటున్నాడు. "ఆయనలో జీవముండెను, ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను (యోహాను 1:4). యేసు క్రీస్తు నందు మీరు జీవించనంత కాలం "మీ అపరాధ ముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుందురు (ఎఫెసీ 2:10).

ఆ సాక్ష్యమేమనగా దేవుడు మనకు నిత్యజీవమును దయచేసెను. ఈ జీవము ఆయన కుమారుని యందున్నది (1 యోహాను 5:11).

యేసుక్రీస్తు తనకు తానుగా ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు. సిలువమ్రానుపై తన రక్తాన్ని చిందించడం ద్వారా సంఘం కోసం ఆయన వెల చెల్లించారు. ఆయన ఆజ్ఞలకు లోబడి 3 వేలమంది యేసు నొద్దకు వచ్చినప్పుడు వారంతా రక్షణ పొంది యున్నారన్న సత్యాన్ని గ్రహించాలి. "మరియు రక్షణ పొందుచున్న వారిని అను దినము వారితో చేర్చుచుండెను" (అపో.కా. 2:47). మీరు కూడా యేసుక్రీస్తు పరిశుద్ధ రక్తంలో కడగబడాలంటే యేసుక్రీస్తు నందు పరిపూర్ణ విశ్వాసం కలిగి, పాపపు జీవితాన్ని విడిచిపెట్టి "మారుమనస్సు పొంది పాపక్ష మాపణ నిమిత్తము యేసు క్రీస్తు నామ మున బాప్తిస్మము పొందుడి" (అపో.కా. 2:38).

క్రీస్తు మీకు విజయాన్ని సమకూరు

స్తారు. అయినను మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక (1 కొరింధి 15:57).

ప్రభువైన యేసుక్రీస్తు మీకు మాత్రమే కాక యావత్తు ప్రపంచానికి నిరీక్షణగా ఉన్నారు.

యేసు క్రీస్తుకు నీవు స్నేహితునిగా మారి ఆయన కోసం జీవించు. "నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించు వాడను నేను కాను. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" (గలతి 2:20).

✍ - ఇ. క్లాడ్ గార్డెనర్

# జ్ఞాని ఏమయ్యెను?

ఇది దాదాపు 2 వేల సంవత్సరాల క్రితం పౌలు కొరింధులోనున్న సంఘం ఎదుట లేవనెత్తిన ప్రశ్న. వాక్యాలంకారంతో కూడిన ప్రశ్న ఇది. ప్రశ్నలోనే జవాబు ఇమిడి ఉంటుంది. పౌలు చెప్పదలుచుకున్న దేమిటంటే దేవుని నెరవేర్పు అనేది లేకపోతే మానవుని జ్ఞానం ఏపాటిది? గొప్ప గొప్ప తత్వవేత్తలు (పిలాసఫర్స్) ఎక్కడున్నారు? వారి జీవితాలు దేనికి జవాబు దారిగా ఉన్నాయి? జ్ఞాని ఎక్కడ ఉన్నాడు అనే ప్రశ్నకు మీలో చాలా మంది మన విశ్వవిద్యాలయాల్లో అని చెబుతారు. కొందరైతే రాజకీయల్లో ఉన్నారని, లేదంటే గొప్ప సాంకేతిక పనితనంలో ఉన్నారని చెబుతారు. కానీ బహుకొద్ది మంది మాత్రమే మన పుల్‌పిట్ వద్ద, సంఘ నాయకుల్లో, విశ్వాసులైన స్త్రీ పురుషులలో జ్ఞానం ఉందని చెబుతారు. జ్ఞానులు ఎవరు అని కాదు మనల్ని పౌలు అడుగుతున్న ప్రశ్న. వాళ్ళు ఎక్కడున్నారు? అని.

పౌలు ఏథెన్సులో ఒకరోజున జ్ఞానులన బడిన కొంత మందిని కలిశాడు. అప్పుడు పౌలు వారితో ఏమని చెప్పడంటే............ దేవుడు ఈ లోక మంతటినీ అన్నిటినీ తరచి లోతుగా అధ్యయనం చేస్తే పై ప్రశ్నకు 'పౌలు'నే సరియైన సమాధానమని నిర్ధారించగలం. రోమీయులకు రాసిన పత్రిక 1:22లో దేవుడు లేని జ్ఞానాన్ని

గూర్చి వివరించారు. వారి అవివేక హృదయము అంధకారమాయెను. తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి.

✍ - బాబ్ ప్లన్‌కెట్

# ఒకే శరీరము

సంఘము ఒక శరీరము, ఒకే శరీ రము అని క్రొత్త నిబంధన కొలస్స 1:18, 1 కొరింధీ 12:13, 20, ఎఫెసీ 4:4-6 స్పష్టం చేస్తున్నాయి. ఆ పత్రికల వాక్య భాగాలు సంఘ ఐక్యత తండ్రి, కుమార, పరిశుద్ధా త్మాల ఐక్యత వంటిదని నొక్కి చెబుతున్నాయి.

**బైబిలు దేవుని అసత్యపు వాక్యమా ?**

ఇలా ఐతే, మనం మన: పూర్వకంగా నమ్ముతున్న సత్యవాక్యం నిజం కాకపోతే అనేకమైన నిజ దేవుళ్ళు, అనేకమైన నిజసంఘాలు, అనే ప్రిపోజిషన్ ఇందులో వాడేవారు (1 కొరింధి 8:5, 8). పౌలు ఇలా చెబుతున్నాడు: 'ఆకాశమందైనను, భూమి మీదనైనను దేవతలన బడినవి ఉన్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన నుండి సమస్తము కలిగెను. ఆయన నిమిత్తము మనమున్నాము, మరియు మనకు ప్రభువు ఒక్కడే, ఆయన యేసు క్రీస్తు. ఆయన ద్వారా సమస్తము కలిగెను. మనము ఆయన ద్వారా కలిగిన వారము. అదే విధంగా చాలా సంఘములు సంఘముగా పిలువ బడుతున్నప్పటికీ సత్యమైన సంఘమొక్కటే. అది క్రీస్తుచే నిర్మించ బడినట్లు క్రొత్త నిబంధనలో వివరించ బడింది (మత్తయి 16:18). కొంతమం దంటారు - మీ ఉద్దేశం మీ డినామినేషన్ మాత్రమే నిజమైనదా అని................మేము చెప్పేదేంటంటే బైబిలు ఒకే ఒక నిజ సంఘాన్ని గూర్చి చెబుతుంది. క్రీస్తు సంఘమును గూర్చి క్రొత్త నిబంధనలో నమూనా ఇవ్వబడింది. (2 తిమోతి 1:14 తీతు 2:1, 7, 8, రోమా 6:17). ఆ సంఘము క్రీస్తు ఆధిపత్యం వలన నడుస్తోంది.

"రాజులకు రాజు ప్రభువులకు ప్రభువు (1తిమోతి 6:15). ఆ పాలన శ్రేష్ట మైనది, ప్రధానత్వమైనది (మత్తయి 28:18; కొలస్స 1:18). ఆయన సంఘం కోసం ప్రాణం పెట్టిన్పటి నుండి ఇది కొనసాగుతుంది. అందును బట్టి క్రీస్తు సంఘము, డినామినేషన్ కాదు. కానే రదు. డినామి నేషన్లు క్రీస్తు శరీరములో

శాఖలు తీగలు అనుకుంటుంటారు. అయితే వారు క్రీస్తు శరీరముతో పోరాడు వారుగా ఉన్నారు. వారు బైబిలు చెప్పే పేర్లతోను, బోధనలతోను తృప్తి చెందక మానవ కల్పిత పేర్లతోను,శాఖా బోధన లతో వారి అసంతృప్తి చాటుకొంటున్నారు.

✍ - బిల్ నిక్స్

# దేవుడు ఎవరిని అంగీకరిస్తాడు ?

దేవుడు ఎవరిని అంగీకరిస్తాడు? ఈ ప్రశ్న చాలా ప్రాముఖ్యమైనది. ఇది ఒకని ఆత్మ రక్షణను గూర్చిన ప్రాముఖ్యత కలిగి వున్నది. ఒకని ఆత్మ నిత్యజీవంలో ప్రవేశించాలంటే మొదట అతడు దేవుని అంగీకరించి వుండాలి. పేతురు పరిశుద్ధాత్మ ప్రేరేపితుడై మన ప్రశ్నకు జవాబు ఇస్తున్నాడు. "దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించి యున్నాను. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడచుకొను వానిని ఆయన అంగీకరించును" (అపొ.కా. 10:34,35). దేవుడు పక్షపాతి కాడని పేతురు మాత్రమే కాదు గాని పౌలు కూడా దీనిని గుర్తించినట్లు మనం గమనించగలము.

"యూదుడని హెల్లేనీయుడని భేదము లేదు. ఒక్క ప్రభువే అందరికీ ప్రభువై యుండి తనకు ప్రార్థన చేయు వారందరి ఎడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడై యున్నారు" (రోమా 10:12).

సువార్త ద్వారా రక్షణ పొందే అవకాశం ప్రజలందరూ కలిగియున్నారని లేఖనాలు తెలియజేస్తున్నాయి..........."ఆయన మనుష్యు లందరూ రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించు చున్నారు (1 తిమోతి 2:4) అని పౌలు పేర్కొన్నాడు. 'సమస్త' జనులను తన యొద్దకు రమ్మని యేసు పిలచు చున్నారు (మత్తయి 11:28). దప్పి గొనువాడు రావచ్చును. ఇచ్ఛయించు వాడు జీవ జలమును ఉచితముగా పొంద వచ్చును (ప్రకటన 22:17). దేవుని చేత పిలువబడి తనకు విధేయులైన వారి కందరికీ నిత్యరక్షణ యేసు కలుగజేయును (హెబ్రీ 5:10). దేవుడు అంగీకరించుటకు ఆయన యందు భయభక్తులు కలిగి యుండవలసిన ఆవశ్యకతను పేతురు బోధిస్తున్నాడు. రోమా 1:18లో దేవుని

ఔన్నత్యమును అంగీకరింపని వారికి దేవుని ఉగ్రత బయలు పరచబడునని వ్రాయబడి వున్నది.

ఒకరు దేవునిచే అంగీకరింపబడి వుండాలంటే వారు నీతిమంతులై యుండాలని పేతురు పేర్కొన్నాడు. నీతిగా జీవించడం అనేది ధర్మశాస్త్రానికి (పాత నిబంధనను) లోబడి వుండటం కాదని, విశ్వాసం, మారుమనస్సుల ద్వారా రక్షణ కలుగుతుంది (ప్రకటన 3:22, 4:13 ఫిలిప్పీ 3:9).

క్రీస్తులో నీతిని కనుగొనగలమని 2 కొరింధి 5:21, 1యోహాను 2:22ను బట్టి తెలుస్తోంది. కాబట్టి ఒకడు విశ్వాసము ద్వారా క్రీస్తులోనికి రాగలడు. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందు మీరందరూ క్రీస్తును ధరించుకొన్నారు" (గలతీ 3:27). రోమా 6:3,4లలో చెప్పబడినట్లు క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణ పునరుత్థానములలో పాలు పొందుచున్నాము. రక్షణ అనగా నిరంతరం జీవింపచేసే విశ్వాసక్రియ. పని చేస్తున్న నీతి సత్యము దేవునికి ఎల్లప్పుడు నీతిమంతులుగా వుండాలని క్రొత్తనిబంధన బోధిస్తున్నది.

కాబట్టి ఎవరైతే దేవునికి భయపడుచూ నీతిగా జీవిస్తారో వారిని ఆయన అంగీకరిస్తాడని తెలుసుకొంటూ ఈ అంశం ముగించుకుందాం.

- రాబర్ట్ ఎల్. మాస్

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న **'సత్యవాణి'** టి.వి. కార్యక్రమములను ప్రతి మంగళవారం ఉదయం 6:30 గం॥లకు **మాటీ.వి.** లోను మరియు ప్రతి శనివారం ఉదయం 6:30 గం॥లకు **తేజ** ఛానల్‌లోను చూడండి.

గమనిక : సత్యవాక్కు కావలసినవారు సంవత్సరమునకు 50/- లు- రూ॥లు చందా విధిగా పంపించవలయును.
SATYA VANI, P.O. BOX-80, KAKINADA - 533 001.

## సంక్షిప్త వార్తలు

2004 ఆగష్టు 10వ తేదీ మంగళవారం నాడు సామర్లకోట మండలం చినబ్రహ్మదేవంలో జరిగిన సువార్త కూటములో సోదరులు జాషువా గూటం గారు వాక్యోపదేశము చేసిరి. పలువురు స్థానికులు, హైందవులు హాజరై దేవుని వాక్యమును ఆసక్తితో వినిరి. దేవునికి సంపూర్తిగ లోబడుటకు త్వరలో నిర్ణయించుకొందుమని తెలియజేసిరి. చినబ్రహ్మదేవంలో సోదరులు చాపల అబ్రాహాము గారు సువార్త సేవ చేయుచున్నారు.

2004 ఆగష్టు 11వ తేదీ బుధవారం విశాఖ పట్టణం సీతమ్మధారలో యున్న క్రీస్తుసంఘము ఏర్పాటు చేసిన ప్రత్యేక సువార్త సహవాస కూటములో సోదరులు జాషువాగారు సతీసమేతముగా హాజరై వాక్యపరిచర్య చేసిరి. వారి 3వ కుమారుడు రాబిన్ గారు స్థానిక యువకులతో కలిసి పాటలు నడిపించుటలో సహకరించిరి. తాటిచెట్ల పాలెం, దయాల్‌నగర్, మురళీనగర్ సంఘముల నుండి వచ్చిన సహోదరులు ఆయా కార్యక్రమములలో పాల్గొనిరి. గొప్ప సహవాసానంద ములను ఒండొరులతో పంచుకొనిరి. బ్రదర్ కె. చార్లెస్ గారు కార్యక్రమ మును చక్కగా నిర్వహించిరి. పి. అప్పారావ్ గారు ప్రారంభ ప్రార్ధన గావించిరి. సోదరులు పి. జాకబ్‌రాజుగారు వందన సమర్పణ చేసిరి. కూటం అనంతరం వచ్చిన వారందరికీ స్థానిక సంఘము చక్కటి విందు నేర్పాటు చేసిరి.

2004 ఆగష్టు 16వ తేదీ ఉదయం కాట్రేనికోన మండలం సత్తెమ్మ చెట్టు గ్రామములో పునర్నింపబడిన క్రీస్తుసంఘ ఆలయమును సోదరులు హర్షల్‌గారు, జాషువాగారు ప్రభువు సేవకై ప్రతిష్టించిరి. నాడు 9 మంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. సత్తెమ్మచెట్టు గ్రామంలో సోదరులు వి.వి.రాఘవులు గారు సువార్త చాటుచున్నారు. 16వ తేదీ సాయంత్రం 4 గంటలకు కాకినాడ దగ్గరనున్న కొవ్వాడ గ్రామంలో అమెరికా సహోదరుల సహాయ సహకారాలతో నిర్మించబడిన క్రీస్తు సంఘ

ఆలయమును సోదరులు హర్షల్ గారు ప్రతిష్టి చేసిరి. తదుపరి వాక్య పరిచర్య చేసిరి. సోదరులు జాషువాగారు, వారి సతీమణి కబితా గారు, వారి కుమారుడు రాబిన్‌గూటం గారు కూడ ఈ కార్యక్రమమునక హాజరైరి.

ఆగష్టు 21వ తేదీ రాత్రి గోవిందపురంలో జరిగిన సువార్త కూటములో జాషువాగారు వాక్యపరిచర్య చేసిరి. పలువురు ప్రభువు తట్టు తిరిగిరి. గోవిందపురంలోను, బలభద్రపురంలోను సోదరులు బంగారు జోసఫ్‌గారు సువార్త చాటుచున్నారు.

సెప్టెంబరు 21, 22, 23 తేదీలలో కాకినాడలో జరుగబోవు లెక్చర్‌షిప్ కొరకు చదువరులు తీవ్రముగా ప్రార్థించమనవి. తప్పక హాజరవ్వండి. అందరికీ స్వాగతం.

❋ ❋ ❋ ❋

RNI Regd. No. 69973/98
Postal Regd. No. VM/KD/02

From:

SATYA VAKKU
P.O. Box 80,
Kakinada - 533 001

To

Edited & published by Joshua Gootam Printed by him at Satya Vani Publications, Sambhamurthy St. Kakinada-533 004.